విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 23, డిసెంబర్ 2024

దశాంశ నగర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హెచ్.హులిరాజ్..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: కర్నాటక దళిత సంఘర్ష్ సమితి దాదా సాహెబ్ డాక్టర్ ఎన్.మూర్తి బళ్లారి నగర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హెచ్.హులిరాజ్ నియమితులయ్యారు. ఆదివారం నియామక ఉత్తర్వులను బళ్లారి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ భండారి, నగర అధ్యక్షుడు షణ్ముఖ్ అందజేశారు.కమిటీ బాధ్యతలు స్వీకరించిన హెచ్.హులిరాజ్ మాట్లాడుతూ నా సామాజికవర్గాన్ని దృష్టిలో ఉంచుకుని కమిటీ పదాధికారులందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

వైఎస్ఆర్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా బి.యోగేంద్ర రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: వైఎస్ఆర్‌సీపీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులుగా ఉరవకొండ మండలం నెరిమెట్ల గ్రామ సర్పంచ్ బి.యోగేందర్ రెడ్డి నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి యోగేంద్రరెడ్డిని జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆదివారం యోగేంద్రరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకాన్ని ఉంచి పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి, సహకరించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. వైఎస్ఆర్‌సీపీ పార్టీ సర్పంచుల హక్కుల కోసం పార్టీ బలోపేతానికి తను ఎంతో కృషి చేస్తానని ఆయన తెలిపారు.

నమ్మకంతో పార్టీకి సేవ చేస్తే గుర్తింపు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: తెలుగుదేశం పార్టీలో నమ్మకంగా ఉండి పార్టీకి సేవ చేస్తే గుర్తింపు లభిస్తుందని తుంగభద్ర ప్రాజెక్టు వైస్ చైర్మన్ కొండాపురం కేశవరెడ్డి అన్నారు. కొండాపురం కేశవరెడ్డి వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా ఆయన్ను ఆదివారం మండలంలోని చంద్రగిరి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ధనంజయరెడ్డి, ప్రభయ్యస్వామి, బోజరాజులు శాలువ కప్పి పూలమాలతో సన్మానించారు. కేకు కట్ చేసి స్వీట్ పంచారు. రైతు శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తానని హెచ్ఎల్సీ కాలవ అభివృద్ధికి ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సహకారంతో కృషితో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, యర్రగుంట్ల వెంకటేశులు, అధికార ప్రతినిధి నాగరాజుస్వామి పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) శివ్ నారాయణ్ శర్మ

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు శివ్ నారాయణ్ శర్మ, కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యాడికి కాలువకు నీళ్లు విడుదల చేయనున్న ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి యాడికి కాలువకు నేడు ఉదయం 9 గంటలకు నీళ్లను విడుదల చేయనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గొర్రె రుద్రమ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా మండలానికి నీళ్లు రాక బోరుబావులలో నీటిమట్టం అడుగంటింది. ఈ ఏడాది వర్షాలు కూడా అరకొర కురవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. నేడు ఎమ్మెల్యే యాడికి కాలువకు నీళ్లు విడుదల చేయనుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రుద్రమ నాయుడు తెలిపారు.యాడికి కాలువ నీళ్లు విడుదలతో అనేక గ్రామాల్లో బోరు బావుల్లో నీటిమట్టం పెరిగి రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు తెలుపుతున్నారు.

రేపు జ్యోతుల ఊరేగింపు మహోత్సవం

విశాలాంధ్ర-గార్లదిన్నె: కల్లూరు అగ్రహారం సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో 24వ తేదీ జ్యోతుల ఊరేగింపు ఉంటుంది. ఉదయం 6-00 గంటలకు పంచామృత అభిషేకం, 7-30 నిలకు వరకు శ్రీ అయ్యప్ప స్వామివారి విగ్రహానికి పూజారి స్వామి గురు స్వాములు అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో పంచామృతాభి, షేకం శ్రీ అర్చన, మహామంగళహారతి తీర్థప్రసాద వినియోగం, మధ్యాహ్నం 3-00 గం నుండి రాత్రి 8-00 గంల వరకు మేళతాళాలతో స్వామివారి ఊరేగింపు ఉంటుందని గురుస్వాములు తెలిపారు. అంజనేయస్వామిగుడి నుండి ప్రారంభమై పురవీధుల గుండా ఊరేగింది రాత్రి 8-30 గంటలకు బలిమారి వినాయక సుబ్రమణ్యంస్వామి దేవాలయం వద్దకు చేరను. అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

రామానుజన్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కుందుర్పి మండల వ్యాప్తంగా ఎస్సే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న విలువల బడులలో ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. బెస్తరపల్లి, ఎనుములదొడ్డి, బండమీద పల్లి, మలయనూరు, తమ్మయ్య దొడ్డి, కుందుర్పి కెంచంపల్లి, కొలిమి పాల్యం, కృష్ణాపురం, అల్లాపురం విలువల ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో రామానుజన్ ఒకరన్నారు. శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత అంశాలలో విశేషమైన కృషి చేశాడన్నారు. ఆయా గ్రామాల విలువల బడుల ఉపాధ్యాయులు అనిత, మల్లికార్జున, నాగరాజు, కావ్య, గిరిప్రసాద్, వరలక్ష్మి, దిలీప్, అశ లక్ష్మి, సౌమ్యలీలావతి, మంజుల పాల్గొన్నారు.

26వ తేదీ సీపీఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి పాల్యం నారాయణస్వామి

విశాలాంధ్ర-శింగనమల: సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఈనెల 26వ తేదీన పండుగ వాతావరణంలో జరుపుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం లో ఆదివారం సిపిఐ మండల కార్యదర్శి చెన్నప్ప యాదవ్ అధ్యక్షతన నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి, నియోజక వర్గ కార్యదర్శి టి.నారాయణస్వాములు హాజరయ్యారు, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి మాట్లాడుతూ సిపిఐ అనునిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, పార్టీలోని సంఘాలు, వాడ వాడ సమస్యల సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తున్నాయని, అలాంటప్పుడు ప్రజల్లో చైతన్యం నింపి పార్టీ బలోపేతం కోసం సభ్యత్వం పెంచుకోవాలని సూచించారు, బూర్జువా పార్టీలు ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు గుప్పించి ప్రజలను మోసం చేసి గెలుస్తున్నారని, గద్దెనెక్కిన తర్వాత హామీలు గంగలో కలుపుతున్నాయన్నారు. నిరంతరం కమ్యూనిస్టులుగా మనం ప్రజల్లో ఉండి ఎన్నికల్లో పోటీ చేసి గెలవలేక పోతున్నామని అందుకు గల కారణాలను నెమరేసుకుని పోటీకి సిద్ధం కావాలన్నారు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించే సీపీఐ 100వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ జెండాను వాడవాడలా రెపరెపలాడించాలన్నారు. నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి చెన్నప్ప యాదవ్‌లు మాట్లాడుతూ ప్రజా సమస్యలే ధ్యేయంగా ఉద్యమాలు చేస్తున్నామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

సర్పంచ్ కౌన్సిలర్ నుండి వార్డు మెంబర్ వరకు పోటీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి డి.పెద్దయ్య, గ్రామ ప్రతినిధి మండల కార్యదర్శి వన్నూర స్వామిఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మధు జయన్న, ఐక్య, నేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసే మధు, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, వ్యకాసం నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు, మండల కార్యదర్శి ఓబుళపతి, రైతు సంఘం నాయకులు రామకృష్ణ, లలితమ్మ, చేపల రామాంజి, నారప్ప, వెంకటరాముడు, తిరుపతయ్య వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ సిబ్బందికి న్యాయం చేయాలి

విశాలాంధ్ర, కనేకల్ .. కనేకల్లో గ్రామంలో ఆదివారం సిహెచ్సి ఆసుపత్రిలో .. ఆసుపత్రిలో పనిచేసే కాంట్రాక్ట్ పనిచేసే కార్మికులతో కలిసి ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో, కాలేజీలో పనిచేసే సాని టీజర్, సెక్యూరిటీ చదల నివారణ సంస్థలో పనిచేసే కార్మిక ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలని, వారిని పర్మినెంట్ ఉద్యోగస్తులుగా చేయాలని , సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస రూ.26 వేల వేతనం ఇవ్వాలని, తగిన సదుపాయాలు కల్పించాలని కోరారు. గతంలో వీరికి 549 జీవో ప్రకారం జీతాలు ఇస్తామని జగన్ ప్రభుత్వంలో కరోనా టైంలో తెలిపినా ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వమైన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు, ఈ నెల డిసెంబర్‌తో కాంట్రాక్టు బేసిక్ ముగుస్తుందని . తర్వాత వీరు పరిస్థితి ఏమిటని ఏఐటీయూసీ కార్మిక సభ్యులు తెలిపారు, ఇకనైనా కాంట్రాక్టు బేసిక్స్ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీనివాసులు, కోశాధికారి వెంకటేశ్, స్థానిక సభ్యులు ఆనంద్, రవితేజ, ఆడెమ్మ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సూచనలు తప్పక పాటించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: దొంగతనాలు, దోపిడీలు, మోసాల గురించి ప్రజలను చైతన్యవంతులు చేయడానికి పోలీసులు కొన్ని సూచనలు చేస్తున్నామని వాటిని తప్పకుండా పాటించాలని రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి మీడియా ముఖంగా ఆదివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం ఉన్న ప్రతిఒక్కరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వాహనములకు ముందర, వెనుకాల ఉన్న నెంబర్ ప్లేట్లపై వాహనం నెంబరు తప్పక రాయించుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలు, మోటర్ వాహనాలు తదితర వాహనాలు ఎక్కడపడితే అక్కడ ఆపరాదన్నారు. వాహనములు వీలైనంతవరకు ఇంటి లోపల పార్కింగ్ చేసుకోవాలన్నారు. వాహనములు నిలబెట్టినప్పుడు హ్యాండ్ లాక్, లీడింగ్ చైన్ తో లాక్ చేసుకోవాలన్నారు. గ్రామాల్లోని రైతులు వ్యవసాయ భూముల్లో మోటర్లు, కేబుల్ వైర్లు, డ్రిప్పు వైర్లు, స్ప్రింక్లర్ పెట్టలను భద్రపరచుకుని రాత్రిపూట తప్పనిసరిగా కావలా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానితులు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసు వారి సూచనల పాటిస్తూ ఏదైనా సమాచారం ఉన్న పోలీసు వారికి తెలియజేసి సహకరించాలని ప్రజలను కోరారు. పోలీసులను సంప్రదించవలసిన నెంబర్లు 9440796863, 9346917081 నెంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు.

మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డును అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆదివారం పశువుల సంత నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మార్కెట్ యార్డుకు వెళ్లారు. అక్కడ వ్యాపారులు, రైతులతో మాట్లాడారు. మార్కెట్ లో సుంకం వసూళ్లు, అలాగే ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన మొత్తం ప్రకారం సుంకం వసూళ్లు చేస్తున్నారా లేదా అన్న అంశాల గురించి స్వయంగా తెలుసుకున్నారు. రికార్డులను కూడా పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడగా.. వారు గతంలో భోజన సౌకర్యం ఉండేదని చెప్పారు. ఇప్పుడు కూడా అలాంటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి రైతులు, వ్యాపారులు వస్తుంటారని.. వారిని ఇబ్బంది పెట్టవద్దన్నారు. మార్కెట్లో నిర్దేశించిన మేరకు మాత్రమే సుంకం వసూళ్లు ఉండాలని ఎక్కడా అధికంగా వసూళ్లు చేయవద్దని సూచించారు. మార్కెట్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అక్కుల అల్లర్ ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, రాయలసీమ బలిజ సంఘ జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, డాక్టర్ హరి తదితరులు పాల్గొన్నారు.

యువజన విభాగాన్ని బలోపేతం చేయండి..

వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి..

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా యువజన విభాగాన్ని బలోపేతం చేయాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి వైసీపీ యువజన విభాగ సభ్యులకు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా సాకే చంద్రశేఖర్ నియమక కావడంతో ఆదివారం పెద్ద ఎత్తున యువతతో అనంత వెంకటరామి రెడ్డిని ఆయన స్వగృహంలో సాకే చంద్రశేఖర్ కలిశారు.

ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈనెల 27వ తేదీన విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువకులకు సూచించారు. పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు వందలాదిమంది యువకులు హాజరైనారు.

ఏఐ సవాళ్లకు సరికొత్త పరిష్కారాలు

విశాలాంధ్ర-జెఎన్‌టియుఏ: ఏఐ సవాళ్లకు సరికొత్త పరిష్కారాలు ఆవిష్కరిస్తాయని కళాశాల చైర్మన్ డా. పల్లె కృష్ణ కిషోర్ పేర్కొన్నారు. పీవీకేకే ఐటీ లో "ఏఐ ఇంటెలిజెంట్ నెక్స్ట్ జనరేషన్ సెమీకండక్టర్ డివైసెస్" పై జాతీయ స్థాయి ఎఫ్‌డీపీ ఆదివారం విజయవంతంగా ముగిసినది. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. సెమీకండక్టర్ టెక్నాలజీ కొత్త దశలపై శాస్త్రీయ దృక్పథంతో లోతైన చర్చలను ప్రేరేపించింది. విదేశీ నిపుణులు, ఐఐటి, ఎన్ఐటి దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల ప్రముఖ వక్తలు పాల్గొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , సెమీకండక్టర్ టెక్నాలజీ. ఈ రెండు రంగాల ఐక్యతతో నూతన ఆవిష్కరణలు, దీర్ఘకాలిక వ్యయం తగ్గింపు, సమాజ పరంగా సమర్థవంతమైన టెక్నాలజీలను ప్రోత్సహిస్తుందని అన్నారు.యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ డా. బండి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డా.దీప్తి జోర్దాన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా.మనోహర్ రెడ్డి, కోఆర్డినేటర్ డా.సి.చంద్రబాబు, డా.దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

అమిత్ షా రాజీనామా చేసేవరకు శాంతియుత పోరాటం చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం: గత పార్లమెంట్ సమావేశంలో అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై బేషరతుగా రాజీనామా చేసేంతవరకు శాంతియుతంగా పోరాటం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి వ్యాఖ్యలను నిరసనగా ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు సాకే హరి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. అమిత్ షా అహంకారపూరితమైన ధోరణి ఉన్న అభిప్రాయాన్ని మాట్లాడడం జరిగిందన్నారు. బీజేపీ పార్టీ అంబేద్కర్ వర్ధంతులు, జయంతులు నిర్వహిస్తూ ఉంటా రన్నారు. జాతిపిత గాంధీ కళ్లద్దాలు పెట్టుకుని స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపడతారన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు సంబంధించి పది సంవత్సరాల కాలంలో ప్రతిపక్ష పార్టీలు నిలదీస్తున్నారన్నారు. గౌతమ్ ఆదాని, మణిపూర్, ఉత్తరప్రదేశ్లో జరిగిన అంశాలపై ప్రతిపక్షాలు పార్లమెంట్లో చర్చించాలని పట్టుబడుతుంటే దీనిని పక్క దారి పట్టించే దిశగా వ్యాఖ్యలు చేయడం జరిగిందన్నారు. బిజెపిని ఓడించాలంటే బాబా అంబేద్కర్ సిద్ధాంతాలు ఉండాలన్నారు. కత్తి, కాదు అంబేద్కర్ రాజ్యాంగం ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో ఓడించాలని పిలుపునిచ్చారు. మసీదుల కింద దేవాలయాలు ఉన్నాయని వాటిని తొలగించడం జరుగుతోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మసీదులు, మందిరాలను యథాతథంగా ఉంచాలని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. వాటిని తొలగించడానికి ప్రయత్నిస్తే మూడు సంవత్సరాల జైలు శిక్ష, వేయాలని చట్టంలో చెప్పబడిందన్నారు. అంబేద్కర్ ని అవమానించిన అమిత్‌షా బేషరతుగా రాజీనామా చెప్పేంత వరకు జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు బాల పెద్దన్న, ఓబులేసు, దాసరి ఆదినారాయణ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయిస్వామి, ఉమామహేశ్వర, కేశీరాజు, హనుమాన్, సుధాకర్, పోతన్న, మల్లికార్జున, సుందరం, ఆదినారాయణ పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ 20వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్

విశాలాంధ్ర-పామిడి: ఏఐవైఎఫ్ 20వ జిల్లా మహాసభలు జనవరి 7వ తేదీన రాయదుర్గం పట్టణంలో నిర్వహించనున్నట్లు ఏఐవైఎఫ్ నాయకత్వం నిర్ణయించిందని పెద్ద ఎత్తున తరలిరావాలని అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం కమ్యూనిస్టు కాలనీలో ఆదివారం పర్యటించారు. ఏఐవైఎఫ్ మండల నిర్మాణ సభలో సంతోష్ కుమార్ కమిటీ నిర్మాణించారు. ఈ సభకు మాజీ ఏఐవైఎఫ్ సీనియర్ నాయకులు కృష్ణరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ కృష్ణ, దేవేంద్ర ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు రహీం పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న తప్పుడు వాగ్దానాలతో బీజేపీ ప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు. కులం, మతం పేరుతో విద్యార్థులు, ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటుంది బీజేపీ ప్రభుత్వమని పేర్కొన్నారు. "దేశంలో 28 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని . పెరిగిపోతున్న కొనుగోలు తగ్గుతోందన్నారు. ఇది మరింతగా నిరుద్యోగాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. మంచి రోజులు ఎవరి కోసం వచ్చాయి.. రూ.5 వేల కోట్లకు పైగా ఆస్తులు, వనరులను కూడబెట్టిన 'అచ్చే దిన్' బీజేపీకి వచ్చిందన్నారు. కరోనా విపత్తు మధ్య ఒక సంవత్సరంలో 30 లక్షల కోట్ల రూపాయల సంపాదించిన 142 మంది పెద్ద ధనవంతులకు, కోట్ల విలువైన బ్యాంకు మోసాలకు పాల్పడిన బ్యాంకు దొంగల (మెహుల్ భాయ్, నీరవ్ భాయ్, విజయ్ భాయ్, సందేశరా భాయ్ తదితరులకు) దక్కిందన్నారు. చదువుకున్న విద్యార్థులకు సరైన ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వలసపోయి చాలీచాలని జీతాలతో ఒక పూట తింటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దేశంలో ప్రతి రోజు 40 నుంచి 45మంది వరకు నిరుద్యోగులు స్వయం ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి అని తెలిపారు. రాష్ట్రంలో మంచినీళ్లు కొరత ఉందేమో గాని మందు కొరత లేదని ఎద్దేవా చేశారు. యువత గంజాయి డ్రగ్స్‌కు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకుంటున్నా నియంత్రణలో ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన పరిశ్రమలలో ఉద్యోగాల భర్తీ చేయాలని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్ కృష్ణ దేవేంద్ర మాట్లాడుతూ... రాయదుర్గంలో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ 20 జిల్లా మహాసభల్లో రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీ ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, విశాఖ ఉక్కు కర్మాగార ప్రైవేటీకరణ, మహిళలపై జరుగుతున్న దాడుల అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అనంతరం అనంతపురం ఏఐవైఎఫ్ పామిడి మండల నూతన కమిటీ అధ్యక్షులు సలావుద్దీన్ కార్యదర్శి శాసవలి ఉపాధ్యక్షులు సుభాష్ గౌడ్, మహబూబ్ బాషా సహాయ కార్యదర్శులు అత్యవల్లి కోశాధికారిగా మహబూబ్ తో 11 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- శింగనమల: మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం విశాలాంధ్ర సబ్ కమిటీ కన్వీనర్ పాల్యం నారాయణస్వామి 2025వ సంవత్సరం విశాలాంధ్ర నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 72 వసంతాలు పూర్తి చేసుకున్న పురాతన పత్రిక విశాలాంధ్ర జాతీయ దినపత్రికని, నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలను పొందుతోందని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుందని విశాలాంధ్ర, ప్రజా సమస్యలను నిత్యం అధికారుల దృష్టికి తీసుకెళుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చిన్నప్ప యాదవ్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మధు యాదవ్ పుట్లూరు మండల కార్యదర్శి డి.పెద్దయ్య, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, గార్లదిన్నె మండల కార్యదర్శి వన్నూరు స్వామి, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసే మధు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం శ్రీనివాసులు, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, వెంకటరాముడు తిరుపతయ్య వెంకటలక్ష్మి, లలితమ్మ, ఓబుళపతి, నారప్ప, జయన్న, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుడికి ఆర్థికసాయం అందజేత



విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్ణప్ప కృతిమ కాళ్లు అమర్చుకునేందుకు వికలాంగుడికి విరాళం వితరణ చేశారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని అధ్యక్షుల వారి నివాసంలో ఆ సేవాసమితి కోశాధికారి నాయకులు బండి చంద్రశేఖర్, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులతో కలిసినిరుపేద వాల్మీకి చెందిన వికలాంగుడు రేవల్లి వెంకటేశులుకు రూ. 9,100ల విరాళం అందజేశారు. బళ్లారికి చెందిన బాధిత వికలాంగుడు ఇళ్లల్లో శుద్ధియ యంత్రాలను అమర్చు, మరమ్మత్తులు చేస్తూ ఆ యంత్రాలను బాగు చేస్తూ భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్న తన కుటుంబాన్ని పోషించుకునేవాడని వాల్మీకి సంఘం అధ్యక్షులకు వివరించారు. ఆరి నిర్వహణలో భాగంగా 2023లో కర్ణాటకలోని ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు బళ్లారి రైల్వే స్టేషన్లో అమరావతి ఎక్స్‌ప్రెస్ ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడటంతో రైలు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్నాని రెండు కాళ్లకు కృత్రిమ కాళ్లు ఏర్పాటుకు డబ్బు అవసరం ఉందని బాధితుడు తెలిపారు. అందుకు స్పందించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు బాధితుని కోరిక నెరవేరేందుకు తన వంతు సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సేవాసమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు అజయ్ టైలర్ రఘు, మిత్రులు కేతబి ఏణ కుమార్, శివానందప్పపాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదాన్ని ఉపసంహరణకై పోరు

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ ముసాయి దానాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం వందలాదిమంది రైతులతో రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలతో వెంటనే చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఢిల్లీలో అక్రమంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధించిన రైతు నాయకులను వెంటనే విడుదల చేయాలని,విద్యుత్ సంస్కరణము రద్దు చేయాలని పంటలకు మద్దతు ధర కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం రైతులు సమైక్య ఉద్యమాలు చేయాలని మల్లికార్జున పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 23, డిసెంబర్ 2024

దేశంలో మొదటగా డ్రిప్ తీసుకొచ్చింది చంద్రబాబే..

-గత ఐదేళ్లలో డ్రిప్ సబ్సిడీ లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు
-ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి : రాష్ట్రానికి డ్రిప్, స్ప్రింక్లర్లను మొట్టమొదట తీసుకొచ్చింది.. సీఎం చంద్రబాబేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో డ్రిప్, స్ప్రింక్లర్లను చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన రైతులకు పంపిణీ చేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దీనిపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత మళ్లీ రైతు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. అందుకే రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొని.. ఉన్న సాగునీటి వనరులతో పంటలు సాగు చేస్తున్న రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఎంతగానో ఉపయోగపడుతు న్నాయన్నారు. నాడు సీఎంగా చంద్రబాబు అనంతపురం జిల్లా రైతుల కష్టాలు ప్రత్యక్షంగా చూశారన్నారు. సింగపూర్ కి వెళ్లినప్పుడు అక్కడ టెక్నాలజీ చూసి తొలిసారి తెలుగు రాష్ట్రాలకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు తీసుకొచ్చారన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో డ్రిప్పు స్ప్రింక్లర్లు రైతులకు సరిగా ఇవ్వక.. వందల కోట్ల రూపాయల పంటలు నష్టపోయారన్నారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇస్తున్నామన్నారు. 5ఎకరాల వరకు ఉన్న రైతులకు 90శాతం సబ్సిడీ ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే చెన్నేకొత్తపల్లి మండలంలో 420 మందికి, కనగానపల్లి మండలంలో 318 మందికి, రామగిరి మండలంలో 127 మంది రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తున్నామన్నారు. ఇవాళ ఒక్కరోజే 60 మంది రైతుల సంబందించి 73.8 హెక్టర్లకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తున్నట్టు వివరించారు. వ్యవసాయం అంటే భారం కాదు.. అది సిరులు కురిపించే వృత్తి అన్నది మరోసారి నిరూపించాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

వ్యవసాయానికి, గ్రామాలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం

విశాలాంధ్ర-రామగిరి: వ్యవసాయానికి, గ్రామాలకు సరఫరా అవుతున్న విద్యుత్ లో ఎక్కడా అవాంతరాలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. నసనకోట పంచాయతీలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డీఎస్ స్కీం పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి జిల్లా విద్యుత్ శాఖ ఆపరేషన్స్ ఈఈ శివరాములు, కన్స్ట్రక్షన్స్ ఈఈ శ్రీధర్, కన్స్ట్రక్షన్ ఏఈ నజురుద్దీన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు. ఎక్కడైతే సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయో.. ఆ స్థానంలో 25 కెవి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి, కేబుల్స్ మార్చివేసి కండక్టర్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాల్లో పనులు చేపట్టామన్నారు

రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలి : మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: మండలంలోని పెనుకొండ నుండి కుంభకర్ణ విగ్రహం వరకు చేపట్టిన బీటీ రోడ్డు పనులను ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పరిశీలించారు. ఈ రోడ్డు కాంట్రాక్టర్ తోను ఇంజనీర్లతోను మాట్లాడి పనులు నాణ్యతగా చేయాలని తెలిపారు. కూలీలతో ముచ్చటించి వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి కాని రోడ్డు పనులను త్వరలో ప్రారంభి స్తామని, గుట్టూరు నుండి మరువకుంటపల్లి వరకు, పెనుకొండ నుండి కుంభకర్ణ విగ్రహం వరకు బీటీ రోడ్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.18 కోట్లు మంజూరు చేసిందని, త్వరలో పనులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ రోడ్డు పనులు పూర్తయితే కియా పరిశ్రమ నుంచి పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం, వెళ్లడానికి చాలా దగ్గరగా ఉంటుందని తెలిపారు.

అన్నం వడ్డించిన మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: నిరుపేదలకు ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ ద్వారా పెనుకొండలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద 551వ రోజు మంత్రి సవితమ్మ ఆదివారం తన చేతుల మీదుగా అన్నం పెట్టించారు. భోజనం ఎలా ఉంది .. కడుపునిండా తింటు న్నారా అన్న క్యాంటీన్ నుంచి ప్రయోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్టీ రామా రావు స్ఫూర్తితో, చంద్రబాబు నాయుడు ఆశయంతో, నారా లోకేష్ సూచనలతో సొంత ఖర్చులతో అన్నా క్యాంటీన్తో పేదల కడుపులో నింపుతున్నామని తెలిపారు.

అటవీ ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా : ఎస్పీ

విశాలాంధ్ర-పుట్టపర్తి : అటవీ ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు ఎస్పీ రత్న తెలిపారు. ఆదివారం ఎస్పీ మాట్లాడుతూ అమకొండ పాలెం, వెంగళమ్మ చెరువు, పెడపల్లి ప్రాంతాలలో గ్యాంబ్లింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. పుట్టపర్తి రూరల్ శివారు ప్రాంతాల్లో నిర్మానుష్యమైన ప్రదేశాల పై రూరల్ ఎస్సై లింగన్న, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా కొనసాగుతుం దన్నారు. అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, గంజాయి వినియోగించిన వారిని గుర్తించి పట్టుకుంటామన్నారు. డ్రోన్ కెమెరాలు ఉన్నాయన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని సూచించారు. బత్తలపల్లి అడవి ప్రాంతంలో పరిసరాల నిర్మాణుష్య ప్రాంతాలతో పాటుగా ఆయా పరిసర ప్రదేశాలలో, తోటలపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల్లో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని వెల్లడించారు.

పేదలకు వైద్య సేవలు చేయడమే రోటరీ క్లబ్ ముఖ్య కర్తవ్యం..

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు వైద్య సేవలు చేయడమే రోటరీ క్లబ్ ముఖ్య కర్తవ్యమని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, క్యాంపు చైర్మన్ రమేష్ బాబు, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ పట్టణంలోని కొత్తపేటలోని పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్బు, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చామని తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్య దర్శులు, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరత్నమ్మ, పర్వీన్, సభ్యులు లాయర్ సుమలత మాట్లాడుతూ అనంతపురం రామ్నగర్కు చెందిన శ్రీ తిరుమల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందముచే వివిధ రకాల రోగా లకు వైద్య చికిత్సలను అందించి, ఉచితంగా మందులను పంపిణీ చేస్తామని తెలిపారు. అనంతపురం- తిరుమల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు సింధు, లోకనాథ్, దివాకర్, తేజస్విని, కిషోర్, దినేష్, మనోజ్, శివ శంకర్, లక్ష్మీపతి, నవ్య, అనిరుద్, ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట లోని దేవీ నర్సింగ్ హోమ్-డాక్టర్ పద్మ తదితర వైద్యులు రోగులకు బిపి, షుగర్ పరీక్షలతోపాటు వారికి ఉన్న అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని వైద్య చికిత్సలను అందించారు. ఉచితంగా 105 మంది రోగులకు మందులను కూడా పంపిణీ చేశామన్నారు. రోటరీ క్లబ్ ప్రతినెలా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందన్నారు. సహకరించిన హెడ్మాస్టర్ మేరీ వర కుమారికు, పాఠశాల కమిటీకి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్యులందరినీ రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ వారిని, ఇన్చార్జి హెడ్మాస్టర్ శారదను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ ఈఈ నాగమోహన్, రోటరీ క్లబ్ కోశాధికారి సుదర్శన్ గుప్తా, శివయ్య పెరుమాల దాస్, డాక్టర్ సత్యనిర్ధారన్, సత్రశాల ప్రసన్న కుమార్, రామకృష్ణ, కొండయ్య, సోలిగాళ్ళ వెంకటేశులు ఇన్నర్ వీల్క్లబ్ రాజేశ్వరి, సుమలత, భార్గవి, లలిత, లక్ష్మీ పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్యాన్ని ఇవ్వడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం : పేద ప్రజలకు నాణ్యమైన వైద్యంతో పాటు సంపూర్తిగా ఆరోగ్యాన్ని ఇవ్వడమే మా లక్ష్యము అని క్యాంపు చైర్మన్-దాసరి వెంకటేశులు (చిట్టి), అధ్యక్షులు-బంధనాదం రమణ, కార్యదర్శి-సిరివెళ్ల రాధా కృష్ణ, కోశాధికారి- బండి నాగరాజు తెలిపారు. సోమవారం పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణలో 106వ ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశు లు మాట్లాడుతూ శిబిరం కేవలం పట్టణ, గ్రామీణ ప్రాంతాల పేదలకు మాత్రమే నిర్వహించామని, 298 మంది రోగులకు నిష్ణాతులైన వైద్యులచే షుగరు, బిపి వ్యాధులకు పరీక్షలు చేయించి తదుపరి వైద్య చికిత్సలను నిర్వహించామని తెలిపారు. నెలకు సరిపడు మందులను ఉచితంగా ఇచ్చామ న్నారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు బద్దెల బాలమ్మ, కీర్తిశేషులు బద్దెల వెంకట రామయ్య, కీర్తిశేషులు బద్దల వరలక్ష్మి, కీర్తిశేషులు బద్దెల వెంకట రత్నయ్య జ్ఞాపకార్థం వీరి కుమారులు బివి శ్రీనివాసులు అండ్ బ్రదర్స్ నిర్వహించడం పట్ల కృతజ్ఞతలను తెలియజేశారు. వైద్య నిపుణులైన డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప-దంత వైద్యులు, డాక్టర్ వెంకటేశ్వరులు-చిన్నపిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సతీష్కుమార్-ఎముకుల వైద్య నిపుణులు, డాక్టర్ జైదీప్ నేత- గ్యాస్ట్రో అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్- హైదరాబాదు, డాక్టర్ వినయ్కుమార్ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. శిబిర దాతలు బివి. శ్రీనివాసులు మాట్లాడుతూ కొన్నేళ్లుగా శ్రీ చౌడేశ్వరి ఆలయ అభివృద్ధి సంఘం వారు చేస్తున్న ఉచిత వైద్య చికిత్స శిబిరంలో తాను భాగస్వామ్యం కావడం సంతోషాన్ని తృప్తినిచ్చిందని తెలిపారు. మా కమిటీ తరపున కొన్నేళ్లుగా 150 మందికి రూ.200లు చొప్పున ప్రతినెలా పెన్షన్ అందిస్తున్నామన్నారు కార్యక్రమంలో సభ్యులు మేకల శివయ్య, బండి ఆంజనేయులు, మామిళ్ల అశ్వత నారాయణ, కాచర్ల నారాయణస్వామి, పెద్దకోట్ల భాస్కర్, పెద్దకోట్ల విజయ్, బండి పవన్ కుమార్, బండి సాయి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర, గుడిబండ .. మండలంలోని కేఎన్ పల్లి, గ్రామానికి చెందిన దాసేగౌడ్ కుటుంబ సభ్యులు తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శించుకుని తిరుగు ప్రయాణంలో మడకశిర మండలం బుల్లసముద్రం ప్రధాన రహదారిలో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబ సభ్యులను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరామర్శించారు. ఈ క్రమంలో టిడిపి నాయకుడు సురేష్ కుటుంబ సభ్యులు నలుగురు మరణించడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని కోరారు. టీడీపీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కోల్పోవద్దని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, టిడిపి నాయకుడు తిమ్మలాపురం భీమరాజు, పాల్గొన్నారు

కాలినడకన తిరుమలకు వెళ్తున్న భక్తులకు భోజనం ఏర్పాట్లు...

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణం నుండి తిరుమల వెంకటేశ్వరుని దర్శనార్థం కాలినడకన బయలుదేరిన 250 మంది భక్తులకు, ఆదివారం గడిదం వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద మోతుకపల్లి యమ్ జీ.శ్రీనివాస రెడ్డి, నవీన్రెడ్డి, డైరీ గోపి, సతీష్లు భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

పరీక్షల జవాబు పత్రాలకు నిప్పు పెట్టిన ఘటనపై ఎస్పీ సమగ్ర విచారణ

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : ఓడీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షల జవాబు పత్రా లకు నిప్పుపెట్టిన ఘటనకు పాల్పడిన ఆకతాయిలకు చర్యలు తప్పవని ఎస్పీ బీరత్న స్పష్టం చేశారు. స్టాఫ్ రూమ్లో నిల్వ ఉంచిన ఎఫ్ఎ -1, ఎఫ్ఎ-2, ఎస్ఎ- 1 పరీక్షల జవాబు పత్రాలకు గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం తెల్లవారుజామున నిప్పు పెట్టారు. విషయం తెలుసుకున్న ఎస్పీ వి.రత్న, పుట్టపర్తి డీఎస్పీ విజయ్కుమార్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్, పాఠశాల హెచ్ఎం శోభారాణి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ఉపాధ్యాయ సిబ్బందితో జరిగిన ఘటనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా విలేకరులతో మాట్లాడుతూ... జరిగిన ఘటనపై సమగ్ర విచారణ చేపడతామన్నారు. ఆకతాయిలకు చర్యలకు తప్పు అన్నారు. ఎస్పి వెంట క్రైమ్ బ్రాంచ్ డి.ఎస్.పి బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- ఓబుళదేవర చెరువు : మండల కేంద్రంలోని వశిష్ఠ ఆంగ్ల మీడియం పాఠశా లలో ఆదివారం గణిత దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత నమూనాలను ప్రదర్శించారు. న్యాయనిర్ణేతగా కదిరి జెడ్పీ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కె.నాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనాలను పరిశీలించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు ఎంపిక చేశారు. ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గణిత పితామహుడు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. రామానుజన్ గురించి వివరించి విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వశిష్ట పాఠశాల కరస్పాండెంట్ పిట్టా శివశంకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ పావని వశిష్ట, ఉపాధ్యాయ సిబ్బంది గంగాధర్, మోహన్ రెడ్డి, మహేష్, సుప్రజ, నరేంద్ర వర్మ, సోమరాజు పాల్గొన్నారు.

గుడిబండ గురుకుల కళాశాలలో ...

విశాలాంధ్ర- గుడిబండ : స్థానిక మహాత్మా జ్యోతి బాపులే బీసీ బాలికల గురుకుల కళాశాలలో గణిత దినోత్స వాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ అధ్యక్షతన ఘనం గా నిర్వహించారు. అంత కు ముందు ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వ లన చేశారు.

అనంతరం ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గారి నంబర్ థియరీని, 1729 సంఖ్య ప్రాముఖ్యతను వివరించారు. కేక్కట్ చేసి బాలికలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో విద్యారినులు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థినిలు ప్రిన్సిపాల్ ప్రసాద్ను, వైస్ ప్రిన్సిపాల్ లలితను గణిత అధ్యాపకులకు శాలువకప్పి పూలమాలవేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకులు పార్వతి, అర్చన, అధ్యాపక బృందం అనురాధ, శైలజ, శివలింగప్ప, బోధనేతర సిబ్బంది సందాని భాష, అనిలమ్మ పాల్గొన్నారు.

జనసేనలోకి 200 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-ధర్మవరం: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఆదివారం వైసిపి పార్టీ నుండి 200 మంది జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. ధర్మవరం పట్టణంలోని దుర్గా నగర్ కు చెందిన తలారి ప్రతాప్ ఆధ్వర్యంలో బాల నరసింహులు శేఖర్ సుకుమార్ తదితరులు, సుందరయ్య నగర్ కు చెందిన లీలావతి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు,చేనేత కార్మికులు షాకిర, ధనలక్ష్మి , వరలక్ష్మి ,సరస్వతీ, సునీత తదితరులు, గొట్లూరు గ్రామానికి చెందిన మండల ఉపాధ్యక్షులు జివి ఆధ్వర్యంలో సాకే ఆంజనేయులు బండినగేష్ బండి నాగార్జున పూజారి హరి తదితరులు చేరారు. చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కొరకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాను నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు

క్రీడాకారిణి జెస్సీ రాజ్కు మంత్రి చేయూత

విశాలాంధ్ర-ధర్మవరం: రోలర్ స్కేటింగ్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పతకాలు గెలిచిన మంగళగిరి గ్రామానికి చెందిన బాలిక జెస్సీ రాజ్ (14)ను ఆదివారం మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జెస్సీ రాజ్ 14 ఏళ్ల వయస్సులోనే దేశం గర్వపడేలా తమ ప్రతిభను ప్రదర్శించింది అని తెలిపారు. ఆమె అభ్యాసం, పట్టుదల, కృషి, అవార్డులు మరింత ప్రతిష్టాత్మకంగా నిలిచాయి అని అన్నారు. జెస్సీ రాజ్ ను 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్' అవార్డుకు అర్హురాలిగా పరిగణించాలని మంత్రి ప్రధానమంత్రి కార్యాలయానికి లేఖ రాశామని, ఈ లేఖతో పాటు, ప్రధాని కార్యాలయం 2025 సంవత్సరానికి సంబంధించిన 'రాష్ట్రీయ బాల పురస్కార్' అవార్డుల ప్రకటనను విడుదల చేయడం శుభదాయకమన్నారు. యువ క్రీడాకారులు ఈ ప్రేరణతో ముందుకు సాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

రాహుల్ గాంధీపై తక్షణ చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం కళాజ్యోతి సర్కిల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన ప్రదర్శనలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు పాల్గొని, రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను అవమానించేవి" అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "అంబేద్కర్ వారసత్వాన్ని, ఆయన ఆశయాలను నిజంగా పాటిస్తున్న పార్టీ కేవలం బీజేపీనే," అని అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు జింక చంద్రశేఖర్, షాకే ఓబులేసు, గుండా పుల్ల య్య, చంద్రమౌళి, నబీరసూల్, ప్రవీణ్ యాదవ్, మల్లికార్జున, బాలాజీ, పాల్గొన్నారు.

ముస్లిం యువత అన్ని రంగాల్లో ముందుండాలి

విశాలాంధ్ర-అమరాపురం: ముస్లిం యువత అన్ని రంగాల్లో ముందుండాలని ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖలందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ముస్లిం యువత సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ముస్లిం యువత కేవలం చేతివృత్తులకే పరిమితం కాకుండా మంచి విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. పాఠశాలలకు దూరంగా ఉన్న ముస్లిం పిల్లలకు విద్య గొప్పదనాన్ని తెలియచేసి చదువుకునేందుకు వారిని ప్రోత్సహిం చాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు హిదాయత్, షబ్బీర్, రాహిత్ , బాబా ఫకృద్దీన్, ఇబ్రహీం, సాదఖ్, శర్మాస్ , దాదాపీర్ పాల్గొన్నారు.

సోలార్ ప్యానల్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కదిరి: సోలార్ సూర్య ఘర్ ఉచిత సోలార్ ప్యానల్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డి.ఈ మోసెస్,ఏఈ చెన్నకృష్ణ తెలిపారు.ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులు పీఎం సోలార్ సూర్య ఘర్ ఉచిత సోలార్ ప్యానల్ పథకాన్ని ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ విద్యుత్ వినియోగదారుడు, 1, 2 కే డబ్ల్యు పి.సామర్థ్యం (వారి ఇంటి నందు కల లోడును బట్టి) కలిగిన సోలార్ ప్యానెల్ ను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీతో పూర్తి ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి అదనంగా వాడుకొని మిగిలిన యూనిట్లకు డిపార్ట్మెంట్ వారు ఆ రోజు ఉన్న యూనిట్ రేట్లను బట్టి లబ్ధిదారుల ఖాతాలో డబ్బు జమ చేస్తామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కరెంటు సర్వీసుకు సంబంధించిన వివరాలను పి ఎం సూర్య ఘర్ వెబ్ సైట్లో నమోదు చేస్తే మొత్తం ప్రభుత్వమే పూర్తి సబ్సిడీతో సోలార్ ప్యానల్ ను బిగిస్తారని, ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్క ఎస్సీ / ఎస్టీ విద్యుత్ వినియోగదారులు సద్వినియోగపరచుకొని అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోగలని కోరారు.

డీఎస్సీ కోచింగ్ అభ్యర్థులు ఉద్యోగాలు సాధించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని వివేకానంద జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ స్టడీ సర్కిల్ ద్వారా 130 మందికి 75 రోజులుగా డీఎస్సీ కోచింగ్ నిర్వహించారు ఆదివారం కోచింగ్ సెంటర్ ముగింపు కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశించి బీసీ వెల్ఫేర్ శాఖ అధికారి గంగాధర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కోచింగ్ తీసుకున్నారని డీఎస్సీ లో వచ్చే ప్రశ్నలకు సులభంగా ప్రశ్నలకు జవాబులు రాయడానికి మెలకువలు నేర్పించామన్నారు. వీరు ఇంటిదగ్గర ఇదే స్ఫూర్తి పటిమతో ఉద్యోగ సాధన వరకు రాత్రింబగళ్లు కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సాధించాలన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సత్యసాయి జిల్లాకు బీసీ స్టడీ సర్కిల్ లేకపోయినా ప్రత్యేక చొరవ తీసుకొని కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయించి డీఎస్సీకి శిక్షణ ఇప్పించారని, అభ్యర్థులకు మధ్యాహ్న భోజనాన్ని కూడా ఏర్పాటు చేయించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు సిద్దయ్య, శ్రీరామ్ యాదవ్, రమణమ్మ, చంద్రకాంతమ్మ, అనసూయమ్మ, విశ్రాంత ఉపాధ్యాయుడు షమీవుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి మండల పూజ

విశాలాంధ్ర-రోళ్ల : స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం భక్తులు ఘనంగా మండల పూజ నిర్వహించారు. ఉదయం నుంచి అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు చన్నీటితో స్నానం ఆచరించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకంతో పాటు శ్రీగణపతి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాలికపురోత్తమ్మ దేవి విగ్రహాలకు అభిషేకాలు అంకురార్పణ కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలతో విగ్రహాలను ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమాన్ని కనివిందుగా నిర్వహించారు. నవగ్రహ మృత్యుంజయ పడిపూజ పూర్ణాహుతి హెూమాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లో ఉంచి మేళతాళాలతో వాయిద్యాల నడుమ పురవీధుల గుండా నృత్యాలతో ఊరేగించారు.

ఆర్డిటీ జిల్లా ఫుట్బాల్ విజేత లేపాక్షి..

విశాలాంధ్ర-లేపాక్షి : ఆర్డిటి ఆధ్వర్యంలో గత మూడు నెలలుగా జరుగుతున్న జిల్లా ఫుట్బాల్ పోటీలలో ఆదివారం ఫైనల్ జరగడంతో లేపాక్షి ఫుట్బాల్ క్లబ్ ఘన విజయం సాధించింది. అనంతపురం స్పోర్ట్స్ విలేజ్ నందు జరిగిన జిల్లా స్థాయి అండర్ 12 బాలికల ఈ లీగ్ పోటీలలో ఫైనల్ రౌండ్ కు చేరుకొని జిల్లాలోని ఉత్తమ జట్లపైన విజయం సాధించి.మొదటి స్థానాన్ని నిలవడం జరిగింది. ఈ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ వి సుబ్బారావు ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఫుట్బాల్ ప్రముఖులు కోచ్ లు హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేసినట్టు పులమతి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె రామాంజనేయులు తెలియజేశారు..

పురుగులు మందు తాగి విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని తుమ్మలవాండ్లపల్లి గ్రామానికి చెందిన మేఘన (15) 16వ తేదీ సోమవారం కడుపునొప్పి తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. తల్లిదండ్రులు గమనించి కర్నూలు జనరల్ హాస్పిటల్ కు తీసుకువెళ్లి చికిత్స నిర్వహించారు. శనివారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై గోపి తెలిపారు తండ్రి గోవిందప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు బుక్కపట్నం క్రీడాకారులు

విశాలాంధ్ర-బుక్కపట్నం: రాష్ట్రస్థాయిలో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు బుక్కపట్నం క్రీడాకారులు జిల్లాస్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బుక్కపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు గణేష్రెడ్డి, మంజునాథ్, 9వ తరగతి విద్యార్థి మోహన్ కుమార్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ప్రధాన ఉపాధ్యాయుడు జగదీష్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 23 నుండి విజయవాడలోని కృష్ణలంక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జరుగు రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పీడీ నాగరాజు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

వడ్డెర నూతన మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల కేంద్రంలోని మల్లికార్జున కళ్యాణ మండపంలో ఆదివారం వడ్డెర మండల కమిటీ ఎన్నుకున్నట్లు వడ్డెర జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి ఉత్తన్న తెలిపారు.అధ్యక్షుడుగా బత్తల అక్కులప్ప,ఉపాధ్యక్షుడుగా దేరంగుల వెంకటరమణ,గౌరవ అధ్యక్షులుగా బత్తల ఆంజనేయులు,గౌరవ సలహాదారులుగా దేరంగుల శ్రీనివాసులు ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లెపు గంగరాజు,తాలూకా అధ్యక్షుడు కుంచపు గంగరాజు,గంగరాజు, వడ్డే బాబు,శివ,శ్రీనివాసులు,లక్ష్మయ్య,శంకర తదితర వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర-ధర్మవరం: 2025 జనవరి 5, 6, 7,8 తేదీలలో నాలుగు రోజులు పాటు కాకినాడ నగరంలో జరిగే యుటిఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభల ఆహ్వాన పత్రికలను పట్టణంలోని స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో, జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి స్థానిక నాయకు లతో కలసి ఆవిష్కరించారు. యూటీఎఫ్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషదాయకం అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేసిన సంఘం యూటీఎఫ్ అన్నారు. యూటీఎఫ్ ధర్మవరం జోన్ నాయకులు రామకృష్ణ నాయక్, లక్ష్మయ్య, అంజనేయులు, సకల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి లక్షార్చన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రైల్వే కాలనీ కొత్తపేట, రామ్నగర్లో గల అయ్యప్ప స్వామి ఆలయంలో గురుస్వామి కామిని సత్యనారా యణ, అయ్యప్పస్వామి భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం లక్షార్చన పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. గురుస్వామి మాట్లాడుతూ గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నూతన పంచలోహ విగ్రహ ప్రతిష్టాపన జరిగిందన్నారు. మూలవిరాట్కు పంచామృతాభిషేకం గణపతి పూజ మూల మంత్ర హెూమం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించామన్నారు. ఈనెల 16వ తేదీ నుండి జనవరి 15వ తేదీ వరకు ప్రతి రోజు అయ్యప్ప స్వామికి, ఈశ్వరునికి పుష్పార్చన అభిషేకం నవగ్రహ పూజలు నిర్వహిస్తామని, ఈనెల 24వ తేదీ నుండి జనవరి 5వ తేదీ వరకు మాలదారులకు మాత్రమే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఆలయం పెద్దుకు లక్ష రూపా యలు, విగ్రహ ప్రతిష్ట ఖర్చుకు గాను దాత రాంనగర్లోని బాలు రూ.35 వేలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రామ్మోహన్రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మీనారా యణ, కార్యదర్శి నరసింహులు, కోశాధికారి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 23, డిసెంబర్ 2024

ట్రూఅప్ ఛార్జిల బారాన్ని తగ్గించాలని సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పెనుకొండ : ప్రజాసంఘాల ఆధ్వర్యములో సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారం జరిగింది.,రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులపై మోపిన 15,441 కోట్ల ట్రూ అప్ ఛార్జిల భారాని ఉపసంహారించు కోవాలని, కనీసం పబ్లిక్ హియరింగ్ నిర్వహించకుండా ఏక పక్షాన ట్రూ అప్ విధించడం అన్యాయం, చట్టావిరుద్ధం, ఎన్నికల ముందు పాదదర్శకత, వినియోగదారుల ప్రయోజనాలు కాపాడుతామని గొప్పలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఇలాంటి నిరంకుశ పోకడలకు స్వస్తి చెప్పాలి, కలసివచ్చే రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలతో, కలసి ప్రజలను చేతన్య పరచి ట్రూఅప్ ఛార్జిలను ఉపసంహారించే వరకు ప్రజల తరపున విడతల వారిగా పోరాటం కొనసాగిస్తాం. ఎప్పుడో వాడిన కరెంటుకు ఇప్పుడు అదనంగా డబ్బు చెలించాలన్న ట్రూ అప్ విధానని రద్దు చేయాలనీ, అదనపు చార్జీలు కార్పొరేట్ల లాభాపెక్ష కోసం అని, ఈ బారాన్ని ప్రజలు భరించ వలసిన అవసరం లేదని, కనీసవేతనాలు అమలు కాక, పనివోత్తిడి ఎక్కువై సతమవుతున్న కార్మికులపై ట్రూ అప్ ఛార్జిల భారం మోపడం అన్యాయం. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలోనే నిత్యావసర ధరలు పెరిగాయని, ఎన్నికలముందు ఇచ్చినా హామీలను, అమలు చేయకపోగా, ట్రూ అప్ పేరిట విద్యుత్ ఛార్జిలను పెంచడం దారుణం. అదనపు విద్యుత్ ఛార్జిల మోయలేని భారమని, వెంటనే రద్దు చేయాలనీ,స్మార్ట్ మీటర్ల బిగింపు అపుదల చేయాలనీ లేనిచో ప్రజలతో మమేకం అయి పోరాటం కోనసాగిస్తాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరి, కాంగ్రెస్ నాయకులు నిస్సార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, రైతు సంఘం జిల్లాకమిటి సభ్యులు ఫక్రుద్దీన్ సీఐటీయూ మండల కన్వీనర్ బాబావలి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హర్ష, మహబూబ్ బాషా, ఆరిఫ్, ఉతప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని నాగలూరు గ్రామము వద్ద ఉన్న రూపా రాజా పిసీ ఎంఆర్ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ నమూనాలు ప్రదర్శించారు. వివిధ రకాల నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకడిగా ప్రసిద్ధిగాంచిన శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రములో చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును డిసెంబర్ 22 జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది అని తెలిపారు. ఉద్దండులే పరిష్కరించలేని గణిత సమస్యలను తన అపారమేధా సంపత్తితో చిటికలో పరిష్కరించి,మన భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పి ప్రశంసలందుకున్న గొప్ప వ్యక్తి అని తెలిపారు.గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులైన మీరు మంచి క్రమశిక్షణతో చదువుకొని, గణితములో పట్టు సాధించాలన్నారు. అప్పుడే మీకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాధ వృద్ధులు పట్ల ప్రేమ కరుణ చూపాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: అనాధ వృద్ధులు పట్ల ప్రతి ఒక్కరు కరుణా ప్రేమా చూపాలని వారిని అన్ని విధాల ఆదుకోవాలని ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది తెలిపారు. ఆదివారం ఉరవకొండ పట్టణంలోని అనాధ వృద్ధుల ఆశ్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు ఆధ్వర్యంలో క్రిస్మస్ పండగ ను పురస్కరించుకొని అనాధ వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు కుల సంఘాలు ఇలాంటి అనాధ వృద్ధులకు సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాల మహానాడు రాష్ట్ర నాయకులు మొలక బాల రామాంజనేయులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షనీయమన్నారు ప్రతి ఒక్కరూ ఈయనని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, ఓబయ్య ఎల్లన్న మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్ జయంతి వేడుకలు

రామానూజన్ చిత్రపటం వద్ద నివాళ్లర్పించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-యాడికి: స్టార్ పారడైజ్ హైస్కూల్లో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకను ఆదివారం ఘనంగా నిర్వ హించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించా రు.ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ నాగేంద్ర మాట్లాడుతూ గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అది చిన్న వయసులో గణిత శాస్త్రవేత్తగా ఎదిగిన వ్యక్తి శ్రీనివాస రామానుజన్ అని తెలిపారు. శ్రీనివాస రామానుజన్ నెంబర్ విశిష్టతను తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశినేత్ర, తహరున్, విద్యార్థులు పాల్గొన్నారు.

సింగేపల్లిలో తాగునీటి సౌకర్యం

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని సింగేపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా వేసిన బోరులో నీళ్ళు సమృద్ధిగా లభించడంతో ఆదివారం బోరుకు నూతన పంపుసెట్లు బిగించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపిటిసి వనజాశశిధర్,జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్,సింగేపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ మా ఊరిలో నీటి సమస్యను పరిష్కరించినందుకు ఎంఎల్ఏ ఎంస్ రాజు,మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి,మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

కంప చెట్లు తొలగించిన పోలీసులు

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని పెనుకొండ నుండి పుట్టపర్తి రోడ్డులో కంప చెట్లు రోడ్ కి ఇరువైపులా బాగా పెరిగి రోడ్డు ప్రమాదాలకు అవకాశం ఉన్నందున రోడ్ ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా ఆదివారం పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జెసిబి సహాయం తో కంప చెట్లు తొలగించే కార్యక్రమం చేశారు, ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోడ్డుకి ఇరువైపులా కంప చెట్లు ఉండటం వలన రోడ్డు సరిగా కనపడకపోవడం వలన ప్రమాదాలకు గురై ప్రజలు ఇబ్బందులు పడుకున్నారని కావున రోడ్డు పక్కన అనవసరమైన కంప చెట్లు తొలగించి రోడ్డు బాగు చేసామని వీటి వలన వాహనాలు రాకపోకలు కనిపిస్తే ప్రమాదాలు నివారించవచ్చునని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

విశాలాంధ్ర-పెనుకొండ: ఉమ్మడి అనంతపురం జిల్లా నియోజకవర్గాల నూతన కమిటీల పునర్ నిర్మాణము త్వరగా పూర్తి చేయడానికి పర్యటన చేస్తున్న డాక్టర్ సామ్రాట్ కే.బి.మధు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరియు ఆయా జిల్లా కమిటీలు ఆయా నియోజకవర్గం లోని జాతీయ,రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల,గ్రామ నాయకులు ఆ నియోజకవర్గంలోతప్పనిసరిగా సమావేశంలో పాల్గొని జాతిని జాగృతి చేయాలి. ఎస్సీ వర్గీకరణపైని యమి ంచిన ఏకసభ్య కమీషన్ నివేదికను నెలలోపు ప్రభుత్వానికి సమర్పించాలని డిమాండ్ తో ముందుండి నడిపించి కమిషన్‌కు పిర్యాదులు ద్వారా తెలుపలని విజ్ఞప్తి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియ మించిన రాజీవ్ రంజన్ ఏకసభ్య కమీషన్‌ను ఏర్పాటు చేసినందుకు ఉమ్మడి అనంతపురం జిల్లా మాదిగ జాతి తరపున ధన్యవా దములు తెలియజేస్తున్నామని, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ కే.బి.మధు మాదిగ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలోని యం. ఆర్. పి. యస్ ప్రతినిధి బృందానికి ఇచ్చిన హామీ మేరకు డీస్సీ నోటిఫికేషన్ ను వాయిదా వేయడం, ఇతర ఉద్యోగ నియామకాలను వాయిదా వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఐతే ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన ఏకసభ్య కమీషన్ తన నివేదికను నెలలోపే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలు మాదిగలకు అందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు మాలలు అడ్డంకులు కల్పిస్తున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో త్వరలోనే వర్గీకరణ సాధించుకుంటామని నమ్మకం ఉందన్నారు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి పనిచే స్తున్న ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి రుణపడి ఉంటామని జిల్లా అధ్యక్షులు పలక అంజినేయులు అన్నారు. ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం సత్య సాయి జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో 32 మండలా ల నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని డిసెంబర్ 30వ తేది లోపు అన్ని గ్రామాల్లో మండలాల్లో మాదిగ యువకులు, మహిళలు, విద్యార్థులతో కమిటీలు పూర్తి చేసిన మండలలో మండల సభలు నిర్వహించి నూతన నాయకత్వాన్ని భలోపేతం చేసే విదంగా పర్యటన లో భాగంగా అన్ని వివరాలు చర్చుకొని తీర్మా నంచేసే విదంగా నిర్వహించడం జరుగుతుందని పెనుకొండ లో జూనియర్ కళాశాల నందు ఏర్పరిచిన సమీక్షా లో 4వతేది నియోజకవర్గం లోని మండల నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సామ్రాట్ మధు అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, పలక ఆంజనేయులు జిల్లా అధ్యక్షులు, బాబుగోళ్ళ నరసింహ, మైసూర్ప్రదీప్, నర్సాగేపల్లి రాజు,చిన్న బైలాంజీ నేయులు,నాగిరెడ్డి పల్లి నాగరాజు, దొడగట్ట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక డంపింగ్ యార్డ్‌లు..పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-తాడిపత్రి: రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలందరు ఇండ్లు నిర్మించుకోవడానికి ఇసుక అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసింది. కానీ దీని అలుసుగా తీసుకొని సజ్జలదిన్నె గ్రామ శివారులలో అక్రమ ఇసుకాసురులు పట్టపగలే ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా చేసి, సజ్జలదిన్నె గ్రామంలోని ఫ్యాక్టరీలలో, పెన్నా గ్యారేజ్, ఆలూరు రోడ్డు రైస్ మిల్లు వద్ద, కరెంట్ ఆఫీస్, డీజిల్ బంక్ వెనకాల, సిమెంట్ ఇటుక పేల్లల ఫ్యాక్టరీల శివారులలో అక్రమ ఇసుక డంపింగ్ యార్డ్ లు ఏర్పాటు చేసుకొని బనగానపల్లె, నంద్యాల, డోన్, గుత్తి, గుంటకల్ తదితర ప్రాంతాలకు టిప్పర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. దీన్ని నిరోధించవలసిన శాఖలైన మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని సజ్జలదిన్నె గ్రామంలోని పలువురు ప్రజలు, సామాజిక వేత్తలు మాట్లాడుకుంటున్నారు. అంతే కాకుండా రాత్రి మూడు గంటల సమయం నుండి తెల్లవారులు ట్రాక్టర్లు, టిప్పర్లు తిరుగుతుండడంతో శబ్దాలకు చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు ఎటు నుంచి ప్రమాదం వస్తుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. కావున సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిన పరిశీలించి అక్రమ ఇసుకాసురులను అరికట్టి డంపింగ్ యార్డ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-లేపాక్షి: విద్యాబుద్ధులు నేర్పి ఉన్న స్థాయిలో ఉంటూ తమ ఎత్తుకు పైవేత్త వేసిన పాఠశాలలో ఆప్యాయత అనురాగాలు మరువలేనివని పూర్వ విద్యా ర్థుల సమ్మేళనంలో ఆనందభాష్పాలతో పాఠశాల ప్రేమను గుర్తుకు చేసుకున్నారు. లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయం నందు 13వ బ్యాచ్ (1999-2006) పూర్వ విద్యార్థుల మీట్-2024 ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, నవోదయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వేడుకతో నిండి పోయింది. ఇందులో భాగంగానే క్రికెట్ టోర్నమెంట్లో ఐదు జట్లు ఉత్సాహంతో, క్రీడాస్ఫూర్తితో పోటీపడి పైలెట్గా నిలిచింది. ఉత్కంఠభరితమైన మ్యాచ్ అనంతరం ఉదయగిరి జట్టు చాంపియన్గా అవతరించి ప్రశంసలను పొందారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులు కళాప్రదర్శనను నిర్వహించారు. ప్రతిభ, సృజనాత్మకతను ప్రదర్శించారు. విద్యార్థుల కళాత్మక నైపుణ్యం, వినూత్నతన ఆలోచనలను ప్రతిబింబించాయి. ఈ బ్యాచ్ విద్యార్థులు తమ వంతు సాయంగా మల్టీపర్పస్ హాల్ పైకప్పు పునరుద్ధరించారు. రూ. 10 లక్షల వ్యయంతో జి1 షీట్స్ ఏర్పాటు చేసారు. అనంతరం అక్కడే శిలాఫలకంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారికి చదువులు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతు 13వ బ్యాచ్ ప్రత్యేకమైన వారని, పిల్లలందరు 10వ తరగతిలో ప్రతిభ కనబరిచారని తెలిపారు. వారు ఎన్నుకున్న వృత్తుల్లో కీలకమైన పాత్ర పోషిస్తు తనవంతు సమాజానికి మేలు చేస్తున్నారని ప్రశంసించారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా వారి నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. అనంతరం విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ ప్రదర్శన జరిగింది. వాటిని వేలంలో కొనగా వచ్చిన డబ్బును విద్యాలయం నుండి బయటకు వెళ్లి ప్రొఫెసనల్ కోర్సుల్లో చేరిన పేద విద్యార్థుల స్కాలర్షిప్ల కోసం విద్యాదానం చేసారు.

రబీ పంటల బీమా పొడిగింపు

విశాలాంధ్ర-శింగనమల : పప్పుశనగ, మొక్కజొన్న, జొన్న, వేరుశనగ పంటల భీమా డిసెంబర్ 31వ తేదీవరకు ,వరి యథావిధిగా కలదని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ కోరారు,పప్పు శనగ సాగు చేసిన రైతులు ఎకరాకు 450 రూపాయలు చెప్పున ఫ్యూచర్ జనరలి ఇండియన్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ పేరుతో ఇన్సూరెన్సు చేసుకోవాలని,లోన్ తీసుకున్న రైతులు బ్యాంక్‌లలో లోన్ లేని నాన్లోన్ రైతులు సిఎస్‌సి ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. జొన్న కి 316 రూపాయలు , మొక్కజొన్న కి 525 రూపాయలు ,వేరుశనగ కి 480 రూపాయలు, వరికి ఎకరాకు 630 రూపాయలు, ప్రీమియం ఫ్యూచర్ జనరలి ఇండియా ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్‌కి డిసెంబర్ నెల 31వ తేదీలోగా చెల్లించాలన్నారు,పప్పు శనగకి ఎకరాకు రూ.30000,వరికి రూ.42000, జొన్నకి రూ.21000, మొక్కజొన్నకి రూ.35000, వేరుశనగ కి రూ.32000 భీమా కలదని పంట సాగు ధ్రువ పత్రాన్ని ఆర్.ఎస్.కె వ్యవసాయ సిబ్బంది చే పొందగలరు.మిగిలిన వివరాల కొరకు రైతుసేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలన్నారు,

వైసీపీ వీడి మంత్రి సమక్షంలో టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర - పెనుకొండ : మండల పరిధిలోని కురుబవాండ్లపల్లి సర్పంచ్ నాగమూర్తి ఆదివారం వైసీపీ పార్టీ వీడి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో లాంచనంగా మంత్రితో కండవా వేయించుకొని పార్టీ మారారు, సర్పంచ్ నాగమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వము చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడనే మంత్రి సవితమ్మ మీద నమ్మకంతో అనుచరులతో కలిసి పార్టీ మారుతున్నారని వైసీపీ ప్రభుత్వంలో సర్పంచుల హక్కులకు వారి యొక్క విధులకు విలువ లేకుండా చేశారని గ్రామాభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందని మంత్రి సమక్షంలో పార్టీలో చేరుతున్నానని తెలిపారు, ఆయనతో పాటుగా కేశవయ్య, చంద్రాయుడు, రామంజి,కేశవప్ప ,రామాంజనేయులు,రత్నాలు, మారెప్ప, కిష్టప్ప,నాగేశ్వరి, లక్ష్మీనారాయణ, కొండయ్య, తదితరులు మంత్రి సమక్షంలో కండవాలు వేయించుకొని తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ఘనంగా జాతీయ గణిత,రైతు దినోత్సవం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని కమలపాడు గ్రామంలో విజన్ విద్యా సంస్థల్లో హై స్కూల్ విద్యార్థులు, ఉపా ధ్యాయ బృందం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామాను జన్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామాను జన్ అతి చిన్న వయసులోనే గణితం పట్ల అసాధారణ ప్రతిభ కనబరిచి, భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాలకు ఇనుమడింపజేశా రని, ఆయన రాసిన పుస్తకాలలోని సమస్యల కు సమాధానం కనుక్కోవడానికి ఇప్పటి శాస్త్రజ్ఞులకు కూడా కష్టతరమని, దీనిని బట్టి ఆయన మేధో సంపత్తి ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ పేర్కొన్నారు. అదేవిధంగా విజన్ విద్యార్థులు డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవం సందర్భం గా రైతులు పడే కష్టాన్ని నాటిక రూపంలో వివరించారు. కార్యక్ర మంలో విజన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థుల కలల స్వప్నం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థుల భవితకు పునాదివేస్తూ.. కలల స్వప్నాన్ని సాకారం చేస్తూ ఉన్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి యువరాజు, నియామకాల అధికారి వేణు చౌదరి పేర్కొన్నారు. బెంగళూరులో మిట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల కలయిక సదస్సు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ... మల్టి నేషనల్ కంపెనీలలో, వివిధ రాష్ట్రాలలో, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు వారి విధులను నిర్వహిస్తూ.. కళాశాల ప్రగతి అఖండ జ్యోతిగా.. సరికొత్త ఆవిష్కరణలకు, సమాజ అభ్యున్నతకు తోడ్పాటును అందిస్తూ ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 350 మంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఒక వరం సక్షమ్ సంస్థ

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని సాక్ష్యం దివ్యాంగుల సేవా సంస్థ కార్యాలయంలో ఆదివారం దివ్యాంగుల కోసం పని చేస్తున్న అఖిల భారతీయ సేవా సంస్థ సక్షమ్ దివ్యాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో వీల్ చైర్స్, వాకర్స్, యు డి ఐ డి కార్డులు లబ్ధిదారులకి పంపిణీ చేశారు. లబ్ధిదారులు సక్షమ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సక్షమ్ దివ్యాంగ సేవా సంస్థ శ్రీ సత్య సాయి జిల్లా కన్వీనర్ పవన్ కుమార్ మాట్లాడుతూ,ఈ సంస్థ ద్వారా దివ్యాంగులకు అన్ని రకాల సేవలను అందజేస్తున్నామని,దివ్యాంగ సేవా కేంద్రం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో మిశ్రీమాల్, బాబులాల్, కరాటే మాస్టర్ రామచంద్ర, ప్రణయ్, శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి తరలిరండి

విశాలాంధ్ర - ధర్మవరం: పట్టణంలోని తేరు దగ్గర గల శ్రీరామ భజన మందిరం లో శ్రీ గోవింద మాల ధారణ సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ శనివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు గోవింద మాల ధారణ సేవా కమిటీ గురుస్వామి గౌరవాధ్యక్షులు దేవతా కృష్ణమూర్తి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మా భజన మందిరములో ఈ కళ్యాణోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని, అదేవిధంగా ఈనెల 31వ తేదీ నుండి 8వ తేదీ వరకు తిరుమల శ్రీవారి మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ధర్మవరం నుండి తిరుమల వరకు 9 మజిలీల తీర్థయాత్రలతో చేరుతామని తెలిపారు. కావున భక్తాదులు మహా పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. అదేవిధంగా ఈనెల 28వ తేదీ శనివారం తేరు బజార్ లోని శ్రీ వాసవి కళ్యాణ మండపం (కొత్త సత్రం) లో శ్రీ వెంకటేశ్వర స్వామి వాళ్ళ కళ్యాణ మహోత్సవాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవింద మాలాధారణ సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు దేవాలయంలో మండల పూజ



విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల కేంద్రంలో నూతనంగా వెల సిన ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో సోమవారం మండల పూజ కార్యక్రమం ఉంటుందని అయ్యప్ప భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం గంగపూజ మహాగణపతి సుబ్రహ్మణ్యస్వామి నవగ్రహ అయ్యప్ప స్వాముల ప్రధాన దేవతల కళాశారాధన నవగ్రహ మృత్యుంజయ లక్ష్మీనారాయణ ఉమామహేశ్వర అయ్యప్ప స్వామి నిర్వహి ంచి మధ్యాహ్నం కేరళ వారిచే చండీ దానము మంగళ వాయిద్యములు మేడ తాళములతో నృత్యంతో వెండిరథంపై అయ్యప్ప స్వామి వారి ఊరేగింపు జరిపిస్తున్నట్లు అలాగే కేరళ తాంత్రిక స్వామి స్వాములతో శబరిమలై సన్నిధానము నందు జరిగినట్లు మన గుడిబండ అయ్యప్ప స్వామి సన్నిధానంలో తాంత్రిక మెట్ల పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మండలంలోని అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మండల పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు తెలిపారు.